


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 167 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 18, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# పతనావస్థకు.. చేరువలో ప్రజాసేవ

- కుంటుపడుతున్న ప్రజాసేవకు కారకులెవరు
- అబద్ధాలే అభివృద్ధా.... మోసాలు చేయడమే మంచితనమా !
- కేంద్రం ఎంత సిగ్గుమాలిన పనులకు సిద్ధపడుతుంది
- ఆర్ఎస్ఎస్ లక్ష్యం దేశాన్ని నాశనం చేయడ మేనా !
- భారత రాజ్యాంగంపై నోరు జారుతున్న న్యాయమూర్తులు
- సామాన్యులను వేధిస్తున్న న్యాయస్థానాల్లోని సూపరింటెండెంట్లు
- దేశంలో ఇలాంటి విపత్తు ఎప్పుడు లేదు
- ప్రభుత్వ అధికారుల్లో తగ్గిపోతున్న మానవత్వం
- దేశంలో విద్యా వ్యవస్థలను ఎంతలా నాశనం చేస్తున్నారో చూడండి
- కులాల బలంతో రెచ్చిపోతూ మతాల ముసుగులో మోరుదోపు తానాన్ని ప్రదర్శిస్తున్నారు
- ప్రజాసేవ చాలా ప్రాముఖ్యం రాష్ట్ర డిజిపి సీవి ఆనంద్ ఐపీఎస్
- పేద ప్రజల కన్నీరు తుడవండి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**


ఆర్థిక ఇబ్బందులతో మదన పడుతున్న ప్రజలు బ్రతుకుదెరువు లేక రోధిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ప్రజల సొమ్మును ధారాళంగా దోచుకుంటున్న వ్యక్తులు దేశంలో పెట్రేగిపోతున్నారని దానికి అంతటికి కారణం పాలకుల అసమర్థత పాలనేనని గుర్తు చేశారు.దేశంలో ప్రజాసేవకు జరుగుతున్న అడ్డంకులపై న్యాయమూర్తులు ప్రశ్నించకపోవడం దేశవ్యాప్తంగా కొత్త రకమైన న్యాయస్థాన పరిపాలన చూస్తున్నామన్నారు.దానికి తోడు ప్రతి రాష్ట్రంలో న్యాయస్థానాల్లో పనిచేస్తున్న సిబ్బంది సూపరింటెండెంట్లు అసాంఘిక శక్తులకు అండగా నిలుస్తూ సామాన్యులను వేధించడం కోసం పలువిధాల కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతుండడమే కాకుండా సంబంధం లేని కేసులలో సామాన్యులకు బలవంతపు నోటీసులు పంపిస్తూ పైచాచిక ఆనందాలు పొందుతున్నారని పేదవాళ్లను న్యాయస్థానాల మెట్లు ఎక్కించడం కోసం నానా రకాల తంటాలు పడుతూ పెద్ద స్థాయిలో డబ్బులు! దండుకుంటున్నారని తీవ్రంగా విమర్శలు వస్తున్నాయన్నారు.గత కొంతకాలంగా ఉన్నత, అత్యున్నత న్యాయస్థానాల్లో విధులు నిర్వహిస్తున్న న్యాయమూర్తులు భారత రాజ్యాంగం పై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారని బహిరంగ సమావేశాల్లో ఆర్ఎస్ఎస్ మీటింగ్లలో పాల్గొంటూ భారత రాజ్యాంగంపై నిందలు వేయడం,నోరు జారుతుండడం,న్యాయస్థాన వృత్తికి న్యాయమూర్తి పదవులకే తీవ్ర ద్రోహం చేసినట్లుగా ఉందని భావించాల్సి ఉంటుందన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా న్యాయమూర్తులుగా పనిచేయడం దేశ ప్రజలకు సేవ చేస్తున్నామనేది మరిచిపోయి భారత రాజ్యాంగ మూలాలను ప్రశ్నించడం సిగ్గు కరంగా ఉందన్నారు.దేశంలో భయంకరమైన విపత్తు పేద ప్రజలను అరిగోసపెడుతుంటే

- మిగతా 2లో..

## ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక
- మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు
- 45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం
- ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన
- వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

7



## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం: కేటీఆర్

- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్
- ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్

7



## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల.. టాప్ ర్యాంకర్లు వీళ్లే

7

ఫలితాలు విడుదల చేసిన కేశవరావు

## ముస్సోరీలో ఘనంగా ముగిసిన అఖిల భారత ఆర్టీసీ సమావేశం

- జాతీయ వేదికపై తెలంగాణ ఆర్టీసీ సత్తా చాటిన ఎండీ వై. నాగిరెడ్డి, ఐపీఎస్

2



## బండి భగీరథ్ స్వయంగా లొంగిపోయాడు: న్యాయవాది స్పష్టీకరణ

- బండి భగీరథ్ స్వయంగా లొంగిపోయాడు, అరెస్ట్ చేయలేదన్న న్యాయవాది
- టెక్ పార్క్ వద్ద భగీరథ్‌ను అరెస్ట్ చేశామన్న సైబరాబాద్ పోలీసులు
- భగీరథ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మేజిస్ట్రేట్
- పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి కుమారుడు
- అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరణ



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదని, అతనే స్వయంగా లొంగిపోయాడని ఆయన తరఫు న్యాయవాది కరుణా సాగర్ స్పష్టం చేశారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌కు మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించిన కొన్ని గంటల తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. స్వచ్ఛందంగా లొంగిపోవడాన్ని 'అరెస్ట్'గా చిత్రీకరించడం ద్వారా పోలీసులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే, సైబరాబాద్ పోలీసులు మాత్రం భగీరథ్‌ను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. మే 16న రాత్రి 8:15 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచిరేవుల టెక్ పార్క్ వద్ద పక్కా సమాచారంతో భగీరథ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. విచారణలో నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని, అనంతరం ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించారని తమ ప్రకటనలో పేర్కొన్నారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో మే 8న భగీరథ్‌పై పెట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు పోక్సో చట్టం కింద సెక్షన్లను చేర్చారు. ఈ కేసులో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడు అరెస్ట్ కాలేదని, న్యాయవాదుల సమక్షంలో విచారణకు హాజరయ్యాడని బండి సంజయ్ సైతం శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# నాణ్యతా ప్రమాణాల సాధనలో నాక్ గుర్తింపు కీలకం

**కాకతీయ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి**






**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- విద్యా వారోత్సవాలు 2026లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయం అంతర్గత నాణ్యత హామీ కేంద్రం (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో "ఉన్నత విద్యలో నాణ్యత హామీ మరియు నాక్ గుర్తింపు" అంశంపై ఆదివారం గూగుల్ మీట్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయ గౌరవ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యాసంస్థల అభివృద్ధి, నాణ్యతా ప్రమాణాల సాధనలో నాక్ గుర్తింపు అత్యంత కీలకమని పేర్కొన్నారు. నూతన నాక్ మూల్యాంకన విధానం పారదర్శకత, జవాబుదారీతనం, ఫలితాధారిత విశ్లేషణకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. నాక్ గుర్తింపును కేవలం పరిపాలనా ప్రక్రియగా కాకుండా, విద్యాసంస్థల నిరంతర అభివృద్ధికి దోహదపడే సాధనంగా భావించాలని సూచించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, నాక్ గుర్తింపు సాధనలో ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన విద్యాసంస్థగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రత్యేకాధికారి ఆచార్య ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్. రవి కుమార్ నాక్ గుర్తింపు ప్రక్రియలో ఎదురయ్యే పరిపాలనా, క్షేత్రస్థాయి సవాళ్లను వివరించారు. డేటా సేకరణ కేంద్రాల ఏర్పాటు, ప్రతి అధ్యాపకునికి వ్యక్తిగత వెబ్‌పేజీల రూపకల్పన, పేటెంట్లు, పరిశోధనా ప్రచురణలు, స్వయం పోర్టల్ వినియోగం, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య ఎస్. నరసింహాచారి కార్యక్రమ లక్ష్యాలను వివరించి, విశ్వవిద్యాలయ నాణ్యతాభివృద్ధిలో నాక్ గుర్తింపు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌ల ప్రాముఖ్యతను వెల్లడించారు. విశ్వవిద్యాలయ ప్రత్యేకాధికారి ఆచార్య బి. వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను పెంపొందించేందుకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, నాక్ గుర్తింపు ప్రక్రియలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆన్‌లైన్ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విభాగాధిపతులు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పరిపాలనా అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయగిరిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ధర్మ ప్రచారం

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**



వేసవి సెలవుల సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి - ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత ధర్మ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను గ్రామస్తులకు పరిచయం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల తత్వాన్ని తెలుసుకోవడం ద్వారా ధర్మ స్థాపన జరుగుతుందని వక్తలు వివరించారు. అలాగే గురువుగారు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల గురించి గ్రామస్తులకు తెలియజేసి, జీవితంలో జ్ఞాన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. సత్యాసత్య విచక్షణతో నిజమైన జ్ఞానాన్ని తెలుసుకున్నప్పుడే ధర్మం, అధర్మం మధ్య తేడాను గ్రహించగలమని తెలిపారు. త్రైత సిద్ధాంతం ద్వారా సంపూర్ణ జ్ఞాన అవగాహన కలిగి మనిషి సంతృప్తికరంగా దైవారాధన చేయగలడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి తో పాటు గోపీకృష్ణ, సతీష్ చారి, రమేష్ చారి, రాంబాబు, రామస్వామి, రాహుల్, శ్రవణ్, అభిరామ్, ప్రియాంక, జ్యోతి, సరిత, సుమలత, చంద్రమ్మ, రాధిక, ఆశ్రిత, అద్వితీయ తదితరులు పాల్గొన్నారు.




# పతనావస్థకు.. చేరువలో ప్రజాసేవ

ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ సరైన మార్గంలో ప్రభుత్వాలు పాలించడానికి దోహదపడాల్సిన అత్యున్నత న్యాయస్థానాలు, న్యాయమూర్తులు భారత రాజ్యాంగం పై దిగజారి మాట్లాడడం విజ్ఞత లేని విధంగా ఉందని దేశ ప్రజలు గుర్తించాల్సి ఉంటుందన్నారు.దేశంలో విద్యా వ్యవస్థ ఇంతలా నాశనమైపోతుంటే పాలకుల పట్టింపులేనితనంపై ప్రభుత్వాల మొండి వైఖరిపై ప్రశ్నించాల్సింది ఇటు న్యాయస్థానాలు అటు మీడియే నంటూ గుర్తుకు చేశారు.రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు సొంత మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకొని సొంత మీడియాలో ముసుగులో దేశ ప్రజలను దేశాన్ని వెక్కిరింతల పాలు చేసే విధంగా చీకట్లో ముసుగు రాజకీయాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.దీనికి తోడు దేశంలో ఎలాంటి అనుమతులు లేకుండా లగ్జరీగా కొనసాగుతున్న ఆర్ఎస్ఎస్ లక్ష్యం దేశాన్ని పూర్తిస్తాయిలో నాశనం చేసే వరకు వదిలేలాలేరని విమర్శించారు.దేశ ఆర్ఎస్ఎస్ చీఫ్ భారతదేశం హిందూదేశం కాదంటూ,హిందూ పదం అనేది భారతదేశానికి సంబంధమే లేదంటూ అనేక సభల్లో నేరుగా ప్రస్తావిస్తుండగా దేశాన్ని పాలిస్తున్న పాలకులు, భారతదేశం హిందూదేశం అంటూ ఒక్కనించి చెబుతుండడం ఇదెక్కడి వ్యత్యాసమో దేశ ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.కులాన్ని చూసుకొని బలం పెంచుకుంటూ మతాల ముసుగులో మోర్ధోపుతనాన్ని ప్రదర్శిస్తున్న నాయకులు దేశాన్ని పాలిస్తున్నంత సేపు దేశ ప్రజల పరిస్థితి ఇలాగే ఉంటుందని వివరించారు.

**కుంటుపడుతున్న ప్రజాసేవ..**

దేశంలో పెరిగిపోతున్న బాల కార్మికుల సంఖ్యను బట్టి దేశంలో ప్రజాసేవ కుంటుపడుతుందని చెప్పాల్సి ఉంటుందన్నారు.నిజంగా ప్రస్తావించాల్సి వస్తే ప్రతి నగరం నడి సెంటర్లలో బిక్షాటకుల సంఖ్య కోట్లల్లో పెరిగిపోతుండడం దేశ ప్రజలను ఏ విధమైనటువంటి ఆర్థిక ఇబ్బందుల్లోనికి నెట్టివేస్తుందో అర్థం చేసుకోవాల న్నారు.మరోవైపు మనీ సంపాదనతో మరణం కొనితెచ్చుకుంటున్న అధికారులు మానవత్వాన్ని మరిచి ప్రభుత్వ అధికారిక కుర్చీలలో కూర్చుంటూ లగ్జరీ జీవితాలకు అలవాటు పడి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని అలాంటి సంఘటనను ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో చాలామంది అధికారులను చూడగలమంటూ దేశం ప్రజలు చివాట్లు పెడుతూ చీదరించుకుంటున్నారని గుర్తు చేశారు.ప్రజాసేవలో పనిచేయడం కోసం మాత్రమే పోలీసు లోనికి రావాలన్న రాష్ట్ర డిజిపి సీవి ఆనంద్ ఐపీఎస్ మాటలు పోలీస్ వర్గాల్లో ఒక్కసారిగా బలమైన చర్చనీయాం శంగా మారిపోయి ప్రజలకు సేవ చేయాలనే బలమైన సంకల్పాలను ఏర్పాటు చేసే విధంగా ఉన్నాయన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే 95 శాతం కలిగిన ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే ఐదు శాతం కలిగిన అసాంఘిక శక్తులను అరికట్టకపోతే 95 శాతం ప్రజలు ప్రశాంతంగా ఉండలేకపోతున్నారని అందులో భాగంగానే అసాంఘిక శక్తులు ఆగడాలకు పూర్తిగా కళ్లెం వేస్తామన్న రాష్ట్ర డిజిపి మాట్లాడిన మాటలకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ ఏకీభవిస్తున్నామని అభినందించారు. దేశంలో ఎక్కడ చూసినా ఉన్నత వర్గాల ఆస్తులకు డోకా లేకుండా పోతుందని వేల కోట్లు సంపాదించు కున్నోడు, ఏకంగా బ్యాంకుల నుండి పొందుకున్న రుణాలను కూడా ఎగ్గొట్టే స్థాయికి దేశ పరిస్థితులను దిగజారుస్తుండగా పేదవాడు రెక్కాడక డొక్కాడక కష్టపడి సంపాదించుకున్న చిన్న చిన్న పూరి గుడిసెలను అకారణంగా కూల్చివేస్తున్న సందర్భాలు దేశవ్యాప్తంగా వేళల్లో చూడగలమన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు ఆడుతున్న అబద్దాలకు అంతర్జాతీయ అవార్డులు ఇచ్చిన తక్కువేనన్నారు.దేశానికి పట్టిన పేదరికమనే దరిద్రం పోవాలంటే దేశంలో బ్యాలెట్ ఎన్నికలు జరగాల్సిందే అంటూ గట్టిగా పట్టుబట్టారు. దక్షిణాది రాష్ట్రాల్లో మొదలైన బ్యాలెట్ ఎన్నికల పోరు దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందే విధంగా ఉద్యమాలు జరగాలని పిలుపునిచ్చారు.భారతదేశ తీరును చూసి ప్రపంచ దేశాలు అవమాన పరుస్తున్నాయని దేశ ప్రజలపై ఇంతలా కక్షగంటే పరిస్థితులు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుండడం కేవలం ఆర్ఎస్ఎస్ భావజాలందేనని తీవ్రంగా హెచ్చరించారు.ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మానవ మారణ హోమాలను పట్టించుకున్న నాథుడే లేడని ప్రతి రాష్ట్రంలో లెక్కలేనంత మంది ప్రజలను ప్రాణాలు తీస్తున్నారని ఇదెక్కడి చట్టమో ఇదెక్కడి న్యాయమో ఎవరు సృష్టించారో దానిని ఎలా అర్థం చేసుకోవాలో దేశ ప్రజలకు పొసుగడం లేదన్నారు.పైగా దేశ రక్షణ కోసం కొత్త చట్టాలను ప్రవేశపెట్టానని గర్వంగా చెబుతూనే దేశ ప్రజల జీవితాలను ఇంతలా బాధపెడుతున్నార న్నారు. రాజకీయ నాయకులు పేద ప్రజలను దరిద్రపు జీవితాలకు అలవాటు పడేలా చేస్తున్నారని కుంటుబడుతున్న ప్రజాసేవతో పేద ప్రజలకు మాత్రమే తీవ్ర నష్టం వాటిల్లుతున్నదన్న సంగతిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.మొత్తం మీద పేద ప్రజలను తిన్నకూడును పేయికి పట్టకుండా చేస్తున్నారని పల్లె ప్రాంతాల్లో పేద ప్రజలను సతాయిస్తున్న సర్పంచ్ లను చూస్తుంటే ప్రజాసేవ ఎంతలా తగ్గిపోయిందో అర్థం చేసుకోగలమన్నారు. ప్రభుత్వాలు రాజకీయపరంగా వాడకంలో ఉపయోగిస్తున్న సొమ్మును ప్రజాసేవ కోసం నిజాయితీగా ఉపయోగించగలిగితే ప్రజల జీవితాలు ఎందుకు బాగుపడవు అంటూ సూటిగా ప్రశ్నించారు.రాజకీయాల్లో ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ఏమీ లేకుండా పోతున్నాయని అందరూ కలిసి మూకుమ్మడిగా దేశం నాశనాన్ని కోరుకుంటున్నారని అందులో ప్రభుత్వ కార్యాలయాలు మిళితమై పోతుండడం బాధగా ఉందన్నారు.గతంలో న్యాయమూర్తుల జీవితాలను కోట్ల సంఖ్యలో ప్రజలు ఆదర్శంగా తీసుకునే వారిని ప్రస్తుతం దేశ పరిస్థితి ఇంతటి అద్వానమైన స్థితికి దిగజారి పోవడానికి న్యాయమూర్తుల పాత్ర కూడా ఉందని పరోక్షంగా గుర్తు చేశారు.కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించలేకపోతున్న న్యాయమూర్తులు దేశానికి ఏమి సందేశం ఇస్తారంటూ ప్రశ్నించారు.దేశ పరిస్థితులను చూస్తుండగా ఉన్నత న్యాయస్థానాల్లో అత్యున్నత న్యాయస్థానాల్లో ఈ మధ్యకాలంలోనే వందల సంఖ్యలో ప్రధాన కేసులు కేంద్ర ప్రభుత్వాలకు అనుగుణంగా తీర్పులు వెలువడుతున్న తీరు ప్రజాసేవను పూర్తిగా కుంటుపడేలా చేస్తుందని భావించాల్సి ఉంటుందన్నారు.ఉన్నత అత్యున్నత న్యాయస్థానాలే అక్రమార్కులకు ప్రజా ఆస్తి దోపిడీదారులకు బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టే వాళ్లకు ప్రభుత్వాల్లో అధికారాలను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులకు సహకారంగా నిలుస్తున్న సందర్భాల్లో దేశ పరిస్థితి ఏమైపోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రశ్నిస్తున్న ప్రజలను విపరీతంగా కొట్టే రోజులకు దేశ ప్రజాసేవను దిగజారుస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ఉద్యోగాలు అడిగితే పోలీసుల కర్రలకు పదును పెడుతున్నారని మండిపడ్డారు.ఇంచుమించు దేశ ఆర్థిక వ్యవస్థ పతన వస్త్ర స్థితిలోనికి చేరిపోగా కేంద్ర మంత్రులు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రభుత్వ ఖజానాలను కొల్లగొట్టిన బడా వ్యాపారస్తులను పట్టుకునేది పోయి ఇంధనం ఆదా చేయండి సైకిల్ తొక్కండి వాహనాల ఇంధనం ఆదా చేయండి అంటూ ముసలి మాటలను కొసరు రూపంలో ఆచరిస్తుండడం కేవలం పెట్రోల్ డీజిల్ ఇంధనాలపై కేంద్ర ప్రభుత్వం పెంచినటువంటి రుసుంను ప్రజలు గుర్తించకుండా ప్రజల మనసును పక్కదారి పట్టించడం కోసం ఆడుతున్న నాటకాలుగా భావించాల్సి ఉందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటలకు అంతలా ప్రభావితమైన అధికారులు ప్రజాప్రతినిధులు గుండెల మీద చేయి వేసుకొని పైసా అవినీతికి పాల్పడడం లేదంటూ వాళ్ల వాళ్ల ఆస్తుల వివరాలను శ్వేత పత్రాల రూపంలో సోషల్ మీడియాలో గాని ప్రభుత్వ అధికారిక కార్యాలయాల్లోని వెబ్సైట్లో గాని పొందుపరిచి నిజాయితీని చాటుకొని దేశ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవకు ఆటంకాలు కల్పించబడకుండా ప్రజలను రక్షించాల్సిన బాధ్యత మొట్టమొదట ప్రజాప్రతినిధుల దేనని పదేపదే గుర్తు చేశారు.దేశ సమగ్రతను కాపాడుకుంటూ దేశ ప్రజలను ఆర్థికపరమైన అవసరాల నుండి విముక్తి కల్పించబడే విధంగా ప్రతి ఒక్కరూ ప్రయాసపడాలని కోరారు.

# ముస్సోరీలో ఘనంగా ముగిసిన అఖిల భారత ఆర్టీసీ సమావేశం






## జాతీయ వేదికపై తెలంగాణ ఆర్టీసీ సత్తా చాటిన ఎండీ వై. నాగిరెడ్డి, ఐపీఎస్

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీ వేదికగా అఖిల భారత రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల సంఘం నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి సంఘం ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి, ఐపీఎస్ అధ్యక్షత వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల రవాణా సంస్థల ఛైర్మన్లు, కార్యనిర్వాహక డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొని ప్రజా రవాణా రంగ అభివృద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, ఆర్థిక సవాళ్లు, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో బస్సులకు అవసరమైన విడిభాగాల ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆర్థిక భారం తగ్గించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విడిభాగాల ధరల పెరుగుదలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం ఛైర్మన్ వై. నాగిరెడ్డి ప్రకటించారు. ఈ కమిటీ ద్వారా దేశవ్యాప్తంగా రవాణా సంస్థలకు అవసరమైన విడిభాగాల ధరలను నియంత్రించడంతో పాటు సరఫరా వ్యవస్థను సమన్వయం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మాట్లాడుతూ వై. నాగిరెడ్డి తెలంగాణ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా పెద్ద ఎత్తున విద్యుత్ బస్సులను విజయవంతంగా నడుపుతున్న రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. తెలంగాణ ఆర్టీసీ విద్యుత్ బస్సుల నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టి హైదరాబాద్ నగరాన్ని పూర్తి స్థాయి కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే సమాచార సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో కూడా తెలంగాణ ఆర్టీసీ అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. ఆర్టీసీ గ్యారేజీల నిర్వహణ, బస్సుల ఫిట్‌నెస్, విడిభాగాల లభ్యత, నిర్వహణ షెడ్యూళ్లను పూర్తిగా డిజిటల్ విధానంలో పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో బస్సుల సామర్థ్యం పెరిగి ప్రయాణికులకు మరింత సురక్షితమైన, సమర్థవంతమైన సేవలు అందుతున్నాయని వెల్లడించారు. మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని కూడా ఈ సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా తెలంగాణ ఆర్టీసీ రికార్డు స్థాయిలో మహిళా ప్రయాణాలను నమోదు చేసి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళల సాధికారతతో పాటు ప్రజా రవాణా వినియోగం పెరగడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తెలంగాణ ఆర్టీసీ అమలు చేస్తున్న విధానాలను ప్రశంసించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆర్టీసీ కార్యనిర్వాహక డైరెక్టర్ సిహెచ్. వెంకన్నతో పాటు ఉత్తరాఖండ్, కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల రవాణా సంస్థల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు


**ఫీజుల దోపిడీ నుండి విముక్తి ఎప్పుడు ముఖ్యమంత్రి**
**పేపర్ లీకేజీ, రేపిస్టులకు అండగా మోడీ ప్రభుత్వం**
**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్**




**కేయు క్యాంపస్ : (జై భీమ్ న్యూస్)**

కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసి, విద్యార్థుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలనే కనీస బాధ్యతను పూర్తిగా మరిచిపోయారని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర ముఖ్యనాయకుల అత్యవసర సమావేశం అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ, సాయిబోలా అనిల్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుండి పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థి తల్లిదండ్రులకు విముక్తి ఎప్పుడు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు తమ కన్న పిల్లలను చదివించుకోవటమే తలకు మించిన భారంగా మారిందన్నారు. ఫీజుల భారంతో లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు విద్య వ్యవస్థను ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారి మాఫియా చేతుల్లో పెట్టడం వలన విద్యారంగం నేడు పూర్తిగా వ్యాపారమయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేపర్ లీకేజీ దారులకు, రేపిస్టు మూకలకు అండగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తోందని మండిపడ్డారు. దేశంలో 12 సంవత్సరాల మోడీ పాలనలో వివిధ ఎంట్రన్స్ పరీక్షలు జాబ్ ఓరియెంటెడ్ పరీక్షలు 145 నిర్వహించగా 89 పరీక్షలు లీకేజీ కి గురయ్యాయని, ఇవన్నీ బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయని తెలిపారు. పేపర్ లీకేజీ కారణంగా ప్రతిసారి లక్షలాదిమంది విద్యార్థులు కష్టపడి చదివిన చదువులు బూడిదలో పోసిన పన్నీరుల మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనర్ బాలికల పైన స్త్రీలపైన యదేచ్చగా అత్యాచారాలు, దాడులు హత్యలు కొనసాగుతున్నాయని, వీటిలో 40 శాతానికి పైగా కేసులు బీజేపీ అనుబంధ సంఘాల నాయకుల పైనే నమోదు కావటం సిగ్గుచేటన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరత్ ఫోక్సో కేసులో అరెస్టు ఐన సందర్భంగా చట్టం పట్ల అపార గౌరవం ఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాడని ఎద్దేవ చేశారు, చట్టం పట్ల న్యాయం పట్ల అంతటి గౌరవమే ఉంటే బండి సంజయ్ తన కొడుకును ముందస్తుగా పోలీసులకు అప్పగించకుండా హైకోర్టులో ముందస్తుబెయిల్ ఇప్పించడానికి ఎందుకు శతవిధాల ప్రయత్నించాడని ప్రశ్నించారు. దేశంలోని ప్రజలకు బిజెపి నాయకుల వల్లనే ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్నదనే విషయాన్ని నేటి విద్యార్థి, యువత అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య బలోపేతానికి చొరవ చూపాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, పగడ్బందీగా అమలు చేయాలని, నీట్ మరియు ఇతర పేపర్ లీకేజీ ఘటనలపై సమగ్ర విచారణ జరుపాలని, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ మరియు ప్రణాళికలు రూపొందించాలని, ప్రభుత్వ విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్క గణేష్, బోయినపల్లి అజయ్, రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి.అనూష, రాష్ట్ర నాయకులు చందర్ రావు, వెంకటేష్, తిప్పారపు లక్ష్మణ్, షేక్ అషూర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత



**హైదరాబాద్ ఉప్పల్-17-మే-2026(జై భీమ్ న్యూస్)**

ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కోసం మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు. రామంతాపూర్ లేదా హబ్సిగూడ నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక నుండి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకునే విధంగా ఆంక్షలు. నాగోల్, ఎల్బీనగర్ వైపు నుండి వరంగల్ వెళ్ళే వాహనాలు హయాత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుండి లేదా సర్వీస్ రోడ్డు మార్గాన ఘట్కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. పీర్జాదిగూడ వైపు నుండి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందు ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా వెళ్లి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ చేరుకొని, అక్కడ యూ టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్ళాల్సి ఉంటుంది. పీర్జాదిగూడ నుండి నాగోల్ వెళ్లాలంటే ఉప్పల్ భగాయత్ లేఔట్ ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది, నాగోల్ నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు కూడా భాగాయత్ మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. హుబ్సిగూడ నుండి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని తెలిపిన ఎంఎంసీ కమిషనర్.

# కొంపల్లిలో వైభవంగా సాయికుమార్



**శ్రీజ వివాహ రిసెప్షన్ వేడుక**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొంపల్లి NH-44 రోడ్డులోని ప్రముఖ AMR గార్డెన్స్‌లో సాయికుమార్ - శ్రీజ వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జైభీమ్ టీవీ ఛైర్మన్ డా. బరిగెల శివ. ఎర్రోళ ప్రవీణ్, సామ్ ప్రత్యేక అతిథిగా హాజరై వధూవరులను ఆత్మీయంగా అభినందించారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించిన ఆయన, "సాయికుమార్ -- శ్రీజ దాంపత్య జీవితం ప్రేమ, ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండిపోవాలని, సమాజానికి ఆదర్శంగా నిలిచే కుటుంబంగా ఎదగాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ మిత్రులు ఎర్రోళ్ల ప్రవీణ్, రవి, సాయి వెంకట్, ఆనంద్, నరేష్, మధు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందమైన అలంకరణలు, సంగీత కార్యక్రమాలు, కుటుంబ సభ్యుల సందడి వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అతిథుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు అందరినీ ఆకట్టుకుంది. నూతన వధూవరులతో ఫోటోలు



దిగేందుకు అతిథులు ఆసక్తి చూపగా, మొత్తం వేడుక ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది.

# మంచు మనోజ్, మౌనిక దంపతుల కొత్త ప్రయాణం.. "ఐక్య"కు శ్రీకారం

**సేవా రంగంలోకి అడుగుపెట్టిన టాలీవుడ్ నటుడు మంచు మనోజ్, భూమా మౌనిక**
**"ఐక్య... ధైర్య సేన సమితి" పేరుతో కొత్త సంస్థకు శ్రీకారం**
**ఇది రాజకీయాలకు అతీతమైన సంస్థ అని స్పష్టీకరణ**
**భార్య మౌనిక ఆలోచనతోనే ఈ సంస్థను ప్రారంభించినట్లు వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్, ఆయన భార్య భూమా మౌనిక రెడ్డి సామాజిక సేవా రంగంలోకి అడుగుపెట్టారు. తమ పుట్టినరోజుల వేడుకలకు ముందుగా సామాజిక సేవతో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్న ఈ దంపతులు 'ఐక్య... ధైర్య సేన సమితి' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. ఈ విషయాన్ని మంచు మనోజ్ స్వయంగా ప్రకటిస్తూ, సంస్థ లోగోను కూడా పంచుకున్నారు. ఈ సందర్భంగా మనోజ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "జీవితంలోని ఒడిదొడుకులు మాకు మానవత్వమే ముఖ్యమని నేర్పాయి. సేవ చేయాలనే స్ఫూర్తి ఈరోజు కొత్తగా మొదలైంది కాదు, అది ఎప్పుడూ మాతోనే ఉంది. ఇప్పుడు ఆ స్ఫూర్తికి ఒక పేరు పెట్టి, మాతో కలిసి నడిచేందుకు మరిన్ని హృదయాలను ఆహ్వానిస్తున్నాం" అని తెలిపారు. తన భార్య మౌనిక ఆలోచనతోనే ఈ సంస్థకు శ్రీకారం చుట్టినట్లు ఆయన భావోద్వేగంగా వెల్లడించారు. "ఐక్య అంటే ఐకమత్యం. మానవత్వం కోసం అందరూ ఏకం కావడం. భగవంతుడు మాకు ప్రసాదించిన దానిలో కొంత భాగాన్ని సేవ రూపంలో పంచుకోవాలనుకుంటున్నాం. రక్తదానం, అత్యవసర సహాయం వంటి కార్యక్రమాల ద్వారా అవసరమైన ప్రతిచోటా 'ఐక్య' అండగా నిలుస్తుంది" అని మనోజ్ వివరించారు. ఈ సంస్థకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని, మానవత్వంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరిదీ అని ఆయన స్పష్టం చేశారు. ఒక ఉన్నతమైన లక్ష్యం కోసం మనసులు కలిసినప్పుడు మార్పు మాత్రమే కాదు, కొత్త ఆశ కూడా పుడుతుందని ఆయన ఆకాంక్షించారు.



## మహాన్యూస్ అధినేత వంశీ వ్యాఖ్యలు సిగ్గుచేటు బీజేపీ కోవర్ట్ వంశీ



**ఆర్ఎస్ పునీత్‌పై చేసిన వ్యాఖ్యాలు వెనక్కి తీసుకోవాలి**
**బిఆర్ఎస్ నాయకులూ కొంకటి శేఖర్**

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనయుడు మీద మహాన్యూస్ వంశీ పెట్టిన మహాన్యూస్ లో పెట్టిన పోల్స్ వేంటానే డిలిట్ చేయాలి లేకుంటే తగిన రీతిలో బుద్ధి చెప్తం అన్నారు దేశ వ్యాపంగా సంచలనశీ అవుతున్న ఒక మైనర్ అమ్మాయిపై అఘాయిత్యం చేసిన బండి భగీరథ్, ఆ అబ్బాయి చేసింది తీవ్రమైన నేరం అని ప్రెస్మిట్స్ పెట్టీ కేసు విషయం పురోగతి సాధించేలా వీరోచిత పోరాటం చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమారుడు నీతి పరుడా అంటూ మహా న్యూస్లో పోల్ పెట్టీ తన కుసంస్కారం కుటిల నీతి బయట పెట్టినాడు, అసలు నువ్ మీడియా ప్రతినిదివా లేక బీజేపీ కార్యకర్తవ నీకు రాజకీయాలు ఇష్టం ఉంటె వెళ్లి బీజేపీ పార్టీలో జైన్ క అంతే కానీ ఇలాంటి చిల్లర పోల్స్ పెట్టుడు బందు చేయి ఇలాంటి లత్కోర్ జర్నలిస్టు కి తెలంగాణ ప్రజలు అతి త్వరలో బుద్ధి చెప్పడం ఖాయం. ఇది మల్లి రిపీట్ ఆయితే బాగోదు అని అన్నారు తెలశీగాణా ప్రజలు నిన్ను నీ న్యూస్ ఛానల్ ని బాయికాట్ చేస్తామన్నారు

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ**

**వరంగల్, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం (18-05-2026) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరు విధానాన్ని వివరించే మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్) కార్యక్రమాన్ని ఖిలా వరంగల్‌లోని గుండు చెరువు వద్ద సోమవారం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు. అయితే, సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు. అదేవిధంగా, వచ్చే సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని సాధారణంగా నిర్వహించనున్నట్లు డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా గడ్డం కేశవమూర్తి, ఉట్కూరు సాయిరాం**

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి కంకణాల సంతోష్ ఆదివారం అధికారికంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డం కేశవమూర్తి, కార్యదర్శిగా ఉట్కూరు సాయిరాం, కోశాధికారిగా పొడ శెట్టి విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దండుమోహన్, ఇమ్మడి ప్రసాద్, గునిశెట్టి విజయభాస్కర్, అల్లె రామారావు ఎన్నిక కాగా, సహాయ కార్యదర్శులుగా జి. బాలరాజు, గన్ను సంతోష్ కుమార్, బోయిని భిక్షపతి, ఎండీ ఖాదర్ పాష ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డి. రాధాకృష్ణ, జి. రామానుజం, ఆర్వీ దామోదర్, పి. ప్రదీప్ రాజ్, ఎండీ జమాలొద్దిన్, ఎ. సాంబశివరాజు, ఎండీ ఉస్మాన్ పాష, ఎండీ ఫజర్ ఉర్ రహమాన్, ఎ. విష్ణువర్ధన్ రాజు, ఆర్. శ్రీధర్, ఎం. ఓదెలు, ఓదెల శివకుమార్, కొట్టె సుధాకర్, పులికంటి రాజేందర్, ఎం. సంతోష్ కుమార్, ఇ. జగన్, ఏ. కొమ్మాలు ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు మాత్రమే ఎన్నికలు నిర్వహించగా, మిగతా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మొత్తం 407 ఓట్లకు గాను 217 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పదవికి పోటీ చేసిన గడ్డం కేశవమూర్తి కు 208 ఓట్లు లభించగా, ప్రత్యర్థి గుంటి విద్యాసాగర్‌కు 4 ఓట్లు వచ్చాయి. 5 ఓట్లు చెల్లనివిగా ప్రకటించారు. దీంతో గడ్డం కేశవమూర్తి 204 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కార్యదర్శి పదవికి పోటీ చేసిన ఉట్కూరు సాయిరాంకు 204 ఓట్లు లభించగా, ప్రత్యర్థి మెరుగు రాజేంద్రప్రసాద్‌కు 7 ఓట్లు వచ్చాయి. 6 ఓట్లు చెల్లనివిగా ప్రకటించారు. దీంతో ఉట్కూరు సాయిరాం 197 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా నూతన కమిటీ బాధ్యతాయుతంగా పనిచేస్తుందని ఎన్నికల అధికారి కంకణాల సంతోష్ తెలిపారు. కొత్త కమిటీకి జిల్లాలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు. రెండు రోజుల పాటు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఆర్వో కంకణాల సంతోష్‌తో పాటు ఏఆర్వోలు, అబ్జర్వర్లుగా వ్యవహరించిన గాడిపెల్లి మధు, పీవీ మదన్ మోహన్, పిన్నా శివకుమార్, వల్లాల వెంకటరమణ, పెండెం వేణుమాధవ్ మరియు సహాయకులను రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అభినందించారు.

## జడ్పీహెచ్ఎస్ భీమారం విద్యార్థులకు ఘన సన్మానం

**క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు**

**భీమారం, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన "విద్యా విజయోత్సవం" కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ భీమారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుతో పాటు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు. ఇప్పటికే విద్యా వారోత్సవాల తొలి రోజు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించగా, చివరి రోజు నిర్వహించిన విద్యా విజయోత్సవంలో క్రీడల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు, ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తేజశ్రీ అనే విద్యార్థిని హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అలాగే ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 హాకీ టోర్నమెంట్‌లో మంచిర్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంది. కే. నవతేజ్ అనే విద్యార్థి రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనగా, పి. రమ్య అనే విద్యార్థిని సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్-19 సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచింది. సిహెచ్. శ్రీనాథ్ అనే విద్యార్థి నల్గొండ జిల్లాలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని పాఠశాలకు గౌరవం తీసుకొచ్చాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రాణి, సంయుక్త దేవి, సరోజ, చేరాలు, తిరుపతి, మసరత్ బేగం, అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల యువతలో మరింత అవగాహన అవసరం





**అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ సందర్భంగా అవగాహన ర్యాలీ**

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**

ఎయిడ్స్ పట్ల ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వరకు కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం సంఘీభావ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, హెచ్ఐవి/ఎయిడ్స్‌తో మరణించిన వారిని స్మరించుకుంటూ ప్రజల్లో అవగాహన పెంపొందించడం, అలాగే హెచ్ఐవి బాధితులు, వారి కుటుంబ సభ్యులకు సంఘీభావంగా నిలవడం కోసం ఈ కార్యక్రమాన్ని 1983 నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం నివాళి కోసం మాత్రమే కాదని, వివక్ష అనే చీకటిని తొలగించి మానవత్వం అనే వెలుగును నింపే ఉద్యమమని అన్నారు. హెచ్ఐవి అవగాహన, నియంత్రణ, పునరావాస కార్యక్రమాల్లో ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని, మొబైల్ టెస్టింగ్ వ్యాన్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. హెచ్ఐవి నిర్ధారణ అయిన వారు ఏఆర్టీ మందులు క్రమం తప్పకుండా వాడాలని, వారికి ఫాలోఅప్ సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం హెచ్ఐవి బాధితులకు ఉచితంగా ఆర్ట్ మందులు అందిస్తున్నదని, మందులు క్రమం తప్పకుండా వాడితే ఇతరుల మాదిరిగానే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, టీబీ ఆసుపత్రి, సీహెచ్‌సీ పరకాలలో ఐసీటీసీ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి పీహెచ్‌సీలో హెచ్ఐవి టెస్టింగ్ సదుపాయం అందుబాటులో ఉందని, మొబైల్ వాహనం ద్వారా టెస్టింగ్, కౌన్సిలింగ్ సేవలు కూడా అందిస్తున్నామని చెప్పారు. టీబీ ఆసుపత్రిలో సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు, టెస్టింగ్, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి హెచ్ఐవి బాధితునికి ఆర్ట్ సేవలు అందేలా చూడాలని, వైరల్ లోడ్ పూర్తిగా తగ్గేలా అందరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వల్ల మరణించిన వారిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రభుదాస్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, డాక్టర్ గీత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్ఐ శ్రీ సుధాకర్, ప్రసన్న కుమార్, సందెల శ్రీనివాస్, కమలాకర్, రామకృష్ణ, మారి, వార్డ్ ట్రాక్టర్స్, కరుణామయిత్రి పాజిటివ్ నెట్‌వర్క్, రుద్రమ మహిళా మండలి, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు, ఐసీటీసీ కౌన్సిలర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క నెల.. సైలెంట్ స్కెచ్.. ఏపీ 'డిఫెన్స్' హైజాక్!

పొరుగు రాష్ట్రాల పొలిటికల్ రాడార్లకు దొరక్కుండా... శత్రుదేశాల రాడార్లకు సైతం దొరకని ఏ ఎం సి ఏ స్టీల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ ఎలా దక్కించుకుందో తెలిపే మైండ్ బ్లోయింగ్ ఇన్‌సైడ్ స్టోరీ!

**ఆంధ్ర ప్రదేశ్ -17-మే-2026(జై భీమ్ న్యూస్)**

ఏపీ సీఎం చంద్రబాబు ఒక ప్రాజెక్ట్ కోసం రంగంలోకి దిగితే ప్లానింగ్ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పడానికి పుట్టపర్తి ఏ ఎం సి ఏ ప్రాజెక్ట్ ఒక క్లాసిక్ ఉదాహరణ. తమిళనాడు ప్రభుత్వం మూడేళ్లుగా కష్టపడి, తమ హోసూర్‌కు ఈ ప్రాజెక్ట్ వస్తుందని ధీమాగా ఉన్న వేళ... ఏపీ కేవలం 30 రోజుల్లో ఈ ?15,803 కోట్ల మెగా ప్రాజెక్ట్‌ను సైలెంట్‌గా లాగేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కు నిదర్శనంగా నిలిచిన ఈ "రహస్య వ్యూహం, రాకెట్ స్పీడ్" ఇన్‌సైడ్ టైమ్‌లైన్ ఇది:

**తమిళనాడు మూడేళ్ల శ్రమ.. హోసూర్ ప్లాన్!**

ఐదో తరం అధునాతన యుద్ధ విమానాల (ఏ ఎం సి ఏ ) తయారీ కేంద్రాన్ని పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన హోసూర్ వద్ద ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం మూడేళ్లుగా కేంద్ర రక్షణ శాఖను కోరుతోంది. తమిళనాడు ఆఫర్: హోసూర్‌లో విలువైన వందల ఎకరాల భూమిని ఉచితంగా ఇవ్వడానికి సిద్ధపడింది. భౌగోళిక అనుకూలత: ఈ హోసూర్, డిజైన్ నోడల్ ఏజెన్సీ అయిన బెంగళూరు 'ఏ డి ఏ ' (ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ) కి కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అన్నీ అనుకూలంగా ఉన్నందున ప్రాజెక్ట్ తమకే వస్తుందని తమిళనాడు గట్టిగా నమ్మింది.

**ఏప్రిల్ 2026: నెల రోజుల్లోనే కథ మొత్తం రివర్స్!**

విషయం తెలుసుకున్న చంద్రబాబు నాయుడు.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎలాగైనా ఏపీకి, ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమకు రావాలని పట్టుబట్టారు. విషయం బయటకు పొక్కితే తమిళనాడు అలర్ట్ అవుతుందని భావించి, అత్యంత గోప్యత పాటించారు. ఏప్రిల్ నెలలో ఏపీ ప్రభుత్వం కనబరిచిన వేగం ఇండస్ట్రీ వర్గాలనే ఆశ్చర్యపరిచింది:

ఏప్రిల్ 9: కేంద్ర రక్షణ శాఖతో ప్రాథమిక చర్చలు.

ఏప్రిల్ 20: రక్షణ శాఖ నుండి అధికారిక ప్రతిపాదనలు కోరిన ఏపీ.

ఏప్రిల్ 24: కేవలం 4 రోజుల్లోనే కావాల్సిన పూర్తి నివేదికలు, ప్రతిపాదనలను రక్షణ శాఖకు పంపేసింది.

ఏప్రిల్ 28: కేంద్ర రక్షణ శాఖ నుండి ఏపీ ప్రతిపాదనలకు అధికారిక అంగీకారం.


ఏప్రిల్ 29: కేంద్ర బృందం చేత పుట్టపర్తి స్థల పరిశీలన పూర్తి.

ఏప్రిల్ 30: ఏపీ క్యాబినెట్ ప్రత్యేకంగా సమావేశమై ఈ ప్రాజెక్ట్‌కు తక్షణ ఆమోదం.

నోట్: ఏపీ ప్రభుత్వం ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ కింద ఎన్నడూ లేని విధంగా స్పెషల్ జీవోలను కేవలం 48 గంటల్లో పాస్ చేసింది. సింగిల్ విండో క్లియరెన్స్ ద్వారా నీటి సరఫరా, విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, రన్‌వే విస్తరణకు సంబంధించిన అనుమతి పత్రాలన్నింటినీ రక్షణ మంత్రిత్వ శాఖ టేబుల్ పైకి ఒకే నెలలో చేర్చారు. ఏప్రిల్ 9న మొదలైన ప్రక్రియ ఏప్రిల్ 30 కల్లా.. అంటే కేవలం 21 రోజుల్లోనే పేపర్ వర్క్ నుండి క్యాబినెట్ అప్రూవల్ దాకా జెట్ స్పీడ్‌తో ముగిసిపోయింది! ఆ తర్వాత మే 15న రక్షణ మంత్రి రాజ?నాథ్ సింగ్ చేతుల మీదుగా శంకుస్థాపన కూడా జరిగిపోయింది.

**పుట్టపర్తి ఎలా ప్లస్ అయింది?**

బెంగళూరుకు సామీప్యత: కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 75 కిలోమీటర్ల దూరంలో ఉండటం శాస్త్రవేత్తల రాకపోకలకు ప్లస్ అయింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ వంటి మౌలిక వసతులు సిద్ధంగా ఉండటం కలిసిసొచ్చింది. వ్యూహాత్మక ప్రెజెంటేషన్: ఈ భౌగోళిక ప్రాధాన్యతలను రక్షణ శాఖ దృష్టిలో ఉంచి బాబు టీమ్ ప్రెజెంట్ చేసిన విధానానికి కేంద్రం ఫిదా అయిపోయింది.




**తమిళనాడు సోషల్ మీడియాలో 'పెదవి విరుపులు'**

ఈ వార్త బయటకు రావడంతో తమిళనాడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. "మన రాష్ట్రంలో ఉన్న రాజకీయ అస్థిర పరిస్థితులు, వేగం లేని నిర్ణయాల వల్లే ఇంత పెద్ద ప్రాజెక్ట్ చేజారిపోయింది. ప్రాజెక్టులను ఎలా లాక్కోవాలో ఏపీ సీఎం చంద్రబాబును చూసి మన నాయకులు ఆదర్శంగా తీసుకోవాలి" అని తమిళ నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మీమ్స్ క్రియేటర్లు: "కష్టపడి డిజైన్ చేసింది బెంగళూరు.. వసతులున్నది తమిళనాడులో.. కానీ లక్ కొట్టేసింది మాత్రం ఆంధ్రప్రదేశ్" అంటూ సెటైరికల్ మీమ్స్‌తో హల్చల్ చేస్తున్నారు.

**విమర్శలు తాత్కాలికం.. అభివృద్ధి శాశ్వతం!**

పొరుగు రాష్ట్రంలో చేసిన రెండు రోజుల ఎన్నికల ప్రచారంపై విమర్శలు చేసిన వారికి.. పుట్టపర్తి ఏ ఎం సి ఏ ప్రాజెక్ట్, కర్నూలు 'డ్రోన్ సిటీ', అనకాపల్లి 'నేవల్ సిస్టమ్స్' రూపంలో లభించిన ?15,803 కోట్ల సమాధానం ఇది. తమిళనాడు తన పారిశ్రామిక బలాన్ని నమ్ముకుంటే, ఏపీ తన అల్ట్రా-స్పీడ్ బ్యూరోక్రసీ మరియు పొలిటికల్ నెట్‌వర్క్‌తో గేమ్ చేంజ్ చేసింది. ఇదే "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"! రక్షణ మంత్రి అన్నట్లు.. నిర్ణయాలు తీసుకోవడంలో ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ కాదు.. అడ్వాన్స్‌డ్ ప్రదేశ్!

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని స్వాగతిస్తున్నాం

**కాకతీయ యూనివర్సిటీని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి: కేయూ విద్యార్థి ఉద్యమకారులు**

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకోసం ప్రత్యేక కమిటీని నియమించడాన్ని స్వాగతిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి ఉద్యమకారులు ఆదివారం కేయూ గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సమస్యలు, డిమాండ్లపై విస్తృతంగా చర్చించారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ కేయూ జేఏసీ చైర్మన్ డా. సాదు రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను అధికారికంగా గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 679 జీవో ద్వారా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించడం ఉద్యమ త్యాగాలకు ప్రభుత్వం ఇచ్చిన గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ముందుండి నడిపిందీ కేయూ జేఏసీయేనని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు తమ చదువులు, ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్తును పక్కనబెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. కేసులు, లాఠీచార్జీలు, అరెస్టులు ఎదురైనా విద్యార్థి ఉద్యమకారులు వెనక్కి తగ్గలేదన్నారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అమలులో ఉన్న విధానాల మాదిరిగా తెలంగాణ ఉద్యమకారులను కూడా ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు, వయోపరిమితి సడలింపులు కల్పించాలని డిమాండ్ చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ముందుగా కేయూ విద్యార్థి ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యమ సమయంలో నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు ఉద్యమకారుల కుటుంబాలకు హెల్త్ కార్డులు, పిల్లలకు విద్యలో రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు, రూ.5 లక్షల భృతి లేదా బీమా వంటి హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా. చిర్ర రాజు, డా. వలి ఉలాఖద్రి, డా. ఫిరోజ్ పాషా, డా. మంద వీరస్వామి, డా. సూత్రపు అనిల్, జోరికా రమేష్, డా. మెడారపు సుధాకర్, డా. పాలమాకుల కొమురయ్య, డా. రంజిత్, డా. మాధవి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డా. రాధిక, డాక్టర్ కాంతి, దుప్పటి కిషోర్ మధుకర్, డా. యాకుబ్ రెడ్డి, డాక్టర్ నాగరాజు పటేల్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీహెచ్ఎస్ భీమారం విద్యార్థులకు ఘన సన్మానం

**క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు**




**భీమారం, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన "విద్యా విజయోత్సవం" కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ భీమారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుతో పాటు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు. ఇప్పటికే విద్యా వారోత్సవాల తొలి రోజు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించగా, చివరి రోజు నిర్వహించిన విద్యా విజయోత్సవంలో క్రీడల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు, ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తేజశ్రీ అనే విద్యార్థిని హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అలాగే ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 హాకీ టోర్నమెంట్‌లో మంచిర్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంది. కే. నవతేజ్ అనే విద్యార్థి రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొనగా, పి. రమ్య అనే విద్యార్థిని సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్-19 సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచింది. సిహెచ్. శ్రీనాథ్ అనే విద్యార్థి నల్గొండ జిల్లాలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని పాఠశాలకు గౌరవం తీసుకొచ్చాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రాణి, సంయుక్త దేవి, సరోజ, చేరాలు, తిరుపతి, మసరత్ బేగం, అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో హసన్‌పర్తి మండలంలో విద్యా వారోత్సవాలు విజయవంతం

**విద్యారంగ అభివృద్ధికి సమష్టి కృషి అవసరం: ఎంఈఓ శ్రీనివాస్**

**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, మే 17 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా హసన్‌పర్తి మండలంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఘన విజయవంతమయ్యాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో విద్యా వారోత్సవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యా వారోత్సవాల విజయానికి కృషి చేసిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి, పాఠశాలల ప్రగతి, సమాజంలో విద్యాపట్ల అవగాహన పెంపొందించడంలో అందరి సమన్వయం, కృషి, అంకితభావం, చురుకైన భాగస్వామ్యం ఎంతో దోహదపడిందన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం మరింత బలపడిందని పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలల్లో విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నింపినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలకంగా మారుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కొనసాగిస్తూ విద్యారంగ అభివృద్ధికి అందరూ తోడ్పడాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తున్న పింగిళి కళాశాల

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**






**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండలో నిర్వహిస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - విద్యా వారోత్సవాలు" ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించగా, ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించారు. విద్యా వారోత్సవాల ఏడవ రోజు ముగింపు వేడుకల్లో భాగంగా కళాశాలలో నిర్మించిన "రాణీ రుద్రమదేవి సెమినార్ హాల్"ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పింగిళి కళాశాల పనితీరును అభినందిస్తూ విద్యార్థినుల బంగారు భవిష్యత్తుకు ఈ కళాశాల బలమైన పునాది వేస్తోందన్నారు. కళాశాల అభివృద్ధి కోసం టాయిలెట్ బ్లాకుల నిర్మాణానికి రూ.10 లక్షలు, హాస్టల్ భవనంపై రెండో అంతస్తు నిర్మాణానికి తొలి విడతగా రూ.40 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కళాశాలకు అవసరమైన మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, ప్రిన్సిపాల్ ప్రతిపాదించిన ఇతర అంశాలను ప్రభుత్వ సలహాదారు కేశవరావు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న పింగిళి కళాశాలలో చదివే విద్యార్థినులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు ఈ కళాశాలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ సందర్భంగా పాండిచ్చేరి యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సీటు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కు అందుకున్న శ్రీహితను, న్యూ ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు వెంకటలక్ష్మి, త్రిష, భార్గవిని, ప్రత్యేక అతిథిగా హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ శివానిని ఎమ్మెల్యే సన్మానించారు. అలాగే సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కళాశాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, కళాశాలకు జాతీయ స్థాయి న్యాక్ 'ఏ' గ్రేడ్ గుర్తింపు, స్వయం ప్రతిపత్తి హోదా ఉన్నాయని తెలిపారు. సుశిక్షితులైన అధ్యాపకులు, ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ తరగతి గదుల ద్వారా ఆధునిక బోధన అందిస్తున్నామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ను కళాశాల సిబ్బంది శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. అరుణ, విద్యా వారోత్సవాల సమన్వయకర్త డా. డి. రామకృష్ణా రెడ్డి, ఎన్‌సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ డా. సువర్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**ఫీజుల దోపిడీ నుండి విముక్తి ఎప్పుడు?: పీడీఎస్‌యూ నాయకులు**

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**


కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసి విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్ విమర్శించారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుంచి పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు విముక్తి ఎప్పుడు కల్పిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను ప్రశ్నించారు. తెలంగాణలో తల్లిదండ్రులకు పిల్లలను చదివించడం తలకు మించిన భారంగా మారిందని, ఫీజుల భారం కారణంగా లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టడం వల్ల విద్యారంగం పూర్తిగా వ్యాపారమైందని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేపర్ లీకేజీ దారులకు, రేపిస్టులకు అండగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తోందని మండిపడ్డారు. దేశంలో మోడీ పాలనలో నిర్వహించిన వివిధ ఎంట్రన్స్, ఉద్యోగ పరీక్షల్లో అనేక పేపర్ లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని, దీంతో విద్యార్థులు కష్టపడి చదివిన చదువులు వృథా అవుతున్నాయని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనర్ బాలికలు, మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు పెరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై నమోదైన ఫోక్సో కేసు విషయంలో చట్టం పట్ల గౌరవం ఉంటే ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నించారని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి చొరవ చూపాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే సమగ్ర చట్టం తీసుకురావాలని, నీట్ సహా పేపర్ లీకేజీ ఘటనలపై సమగ్ర విచారణ జరపాలని, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్క గణేష్, బోయినపల్లి అజయ్, రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి. అనూష, రాష్ట్ర నాయకులు చందర్ రావు, వెంకటేష్, తిప్పారపు లక్ష్మణ్, షేక్ అషూర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# మాక్ డ్రిల్ నేపథ్యంలో నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం (18-05-2026) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరు విధానాన్ని తెలియజేసే మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్) కార్యక్రమాన్ని నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు. అయితే వచ్చే సోమవారం యథావిధిగా హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చాహత్ బాజ్ పాయి స్పష్టం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మీ మొబైల్ ఫోన్ పోయిందా? లేదా దొంగతనం జరిగిందా? వెంటనే ఇలా బ్లాక్ చేయండి!



**ఢిల్లీ 17-మే-2026(జై భీమ్ న్యూస్)**

గతంలో ఫోన్ పోతే పోలీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సెయిర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా మీరు ఇంట్లో కూర్చునే మీ ఫోన్‌ను బ్లాక్ చేయవచ్చు. దీనివల్ల దొంగ ఆ ఫోన్‌ను అసలు వాడలేడు, కనీసం సిమ్ కార్డ్ మార్చినా అది పని చేయదు.

**(వాస్తవాలు):**

సెయిర్ పోర్టల్: ఇది భారత ప్రభుత్వ టెలికాం శాఖ అధికారిక పోర్టల్.

బ్లాకింగ్: మీరు ఫోన్‌ను బ్లాక్ చేస్తే, భారతదేశంలోని ఏ నెట్‌వర్క్ (జియో , ఎయిర్టెల్ , బి ఎస్ న్ ల్ ) లోనూ ఆ ఫోన్ పనిచేయదు.

ట్రాకింగ్: దొంగ ఆ ఫోన్‌లో ఏ సిమ్ వేసినా వెంటనే పోలీసులకు అలర్ట్ వెళు ్తంది.

ఫోన్ పోతే మీరు చేయాల్సిన 3 పనులు (ది సొల్యూషన్) :

1. ఫైర్ నమోదు: వెంటనే sancharsaathi.gov.in లో లేదా మీ దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ఫిర్యాదు చేసి ఫైర్ నంబర్ తీసుకోండి.

2. డూప్లికేట్ సిమ్: మీ పాత నంబర్‌తో కొత్త సిమ్ కార్డు తీసుకోండి (ఓటీపీ కోసం ఇది అవసరం).

3. సెయిర్ లో బ్లాక్: ceir.sancharsaathi.gov.in వెబ్‌సైట్‌కు వెళ్లి ' బ్లాక్ స్టోలెన్ /లాస్ట్ మొబైల్ ' క్లిక్ చేయండి. మీ ఐ ఎం ఈ ఐ నంబర్, ఫైర్ కాపీ అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి.

# నల్గొండలో తీవ్ర విషాదం.. అమెరికాలో రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

**అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ యువతి మృతి**
**మృతురాలు చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24)గా గుర్తింపు**
**ఎంఎస్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఘటన**
**మృతదేహం ఇండియా తరలింపునకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చర్యలు**



**నల్గొండ, జై భీమ్ న్యూస్**

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నల్గొండ జిల్లాకు చెందిన యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో ఆమె కుటుంబంలో, స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. నవ్య రెండున్నరేళ్ల క్రితం అమెరికాలో ఎంఎస్ చదివేందుకు వెళ్లారు. ఇటీవలే చదువు పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా, చికాగో సమీపంలో వారి వాహనాన్ని వెనుక నుంచి మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కూతురి మరణవార్త తెలియగానే తల్లిదండ్రులు గడ్డు శ్రీనివాస్ రెడ్డి, శోభ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు సాయం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి, నవ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, తానా, ఆటా ప్రతినిధులతో మాట్లాడి సహకారం అందించాలని కోరారు.

# మోడల్ యునైటెడ్ నేషన్స్ సదస్సుతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపు

**అంతర్జాతీయ అంశాలపై అవగాహన పెరుగుతుంది: డీఈఓ గిరిరాజ్ గౌడ్**

**హన్మకొండ, 17 మే 2026(జై భీమ్ న్యూస్)**



విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు అంతర్జాతీయ అంశాలపై అవగాహన కల్పించడంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఎంయూఎన్) సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని హనుమకొండ జిల్లా విద్యాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక సమన్వయంతో మే 15 నుంచి 17 వరకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీలో రాష్ట్రస్థాయి తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లాలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల నుంచి 11 మంది విద్యార్థులు ఎంపికై పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సదస్సుకు ఎంపికై పాల్గొన్న విద్యార్థులతో పాటు వారిని తీర్చిదిద్దిన గైడ్ ఉపాధ్యాయులు, శిక్షణ అందించిన రిసోర్స్ పర్సన్స్ అలిగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఆలూరి అశోక్ కుమార్, ధూపట్టి నవీన్ కుమార్ లను డీఈఓ అభినందించారు. ఈ సందర్భంగా డీఈఓ ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి సదస్సుల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందడంతో పాటు అంతర్జాతీయ సమస్యలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. సమస్యలను విశ్లేషించి పరిష్కార మార్గాలను అన్వేషించే సామర్థ్యం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఈ సదస్సులు దోహదపడతాయని అన్నారు. రాష్ట్రస్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అలిగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ అశోక్ కుమార్, నవీన్ కుమార్, గైడ్ ఉపాధ్యాయులు వి. లలిత, బి. నితిన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సులో ఇంటర్నేషనల్ ప్రెస్ కౌన్సిల్ విభాగంలో జెడ్పీహెచ్ఎస్ మడికొండకు చెందిన బి. సంజన విజేతగా నిలిచింది. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంటల్ అసెంబ్లీ (యూఎన్ఈఏ) విభాగంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ శాయంపేటకు చెందిన ఎ. శ్రీహర్ష, ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ఐఈఎస్ శాయంపేటకు చెందిన కె. సాయి చరణ్ ఎంపికై ప్రతిభ కనబరిచారు.

# తిరుమల కొండపై రూమ్ దొరకడం లేదా.. ఇదిగోండి ఇలా చేస్తే రూమ్ గ్యారంటీ!!

**ఆంధ్రప్రదేశ్ తిరుపతి దేవస్థానం 17-మే-2026(జై భీమ్ న్యూస్)**







తిరుమల శ్రీవారి దర్శనం ఒకెత్తు.. అక్కడ వసతి మరో ఎత్తు.. కేశఖండనం, నామకరణం, పెళ్లి తదితర ఫంక్షన్లకు వెళ్తే.. ఏం చేయాలో తెలియదు, ఎక్కడ తల దాచుకునే వసతి దొరుకుతుందో తెలియదు.. టీటీడీ కేటాయించే సత్రాల్లో గదుల కేటాయింపు మరో అర్థంకాని బ్రహ్మపదార్థం.. రాజకీయంగా పలుకుబడి కలిగిన వారికి,ఆర్థికంగా బలవంతులకు,సెలబ్రిటీలకు, అధికారులు, పోలీసులు, ప్రెస్.. ఇలా ఎందరికో ప్రాధాన్యమిచ్చిన తర్వాత చివరాఖరుకు సామాన్యులకు శ్రీవారి కరుణా కటాక్షాలు లభిస్తాయి. దీంతో వసతి దొరక్క అనేక మంది భక్తులు ఆ ఆవరణలోనే గాలికి పడుకుని ఉండే సీన్లు అనేకం... అక్కడ పలు మఠాలకు చెందిన, కులాలకు చెందిన సత్రాలున్నాయి... అవి ఆదరిస్తాయి, తలదాచుకునే చోటు చూపిస్తాయి... అయితే...? వాటిని కంటాక్ట్ చేయడం ఎలా..? ఇదుగో మఠాలు, సత్రాలు, నంబర్లు.... కాకపోతే కాస్త ముందే సంప్రదించండి... రిజర్వ్ చేసుకొండి... ఆ స్వామి కొలువైన ప్రాంగణంలో మీ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నెరవేర్చుకొండి... ఇవిగో నంబర్లు, పేర్లు....మనకు తిరుమలలో వసతి దొరికే ప్రాంతాలు, వాటి ఫోన్ నంబర్లు: మూలం ముట్ట ఫోన్ నెంబర్:0877-2277499. పుష్ప మంటపం ఫోన్ నెంబర్ :0877-2277301. శ్రీ వల్లభచర్య జీ ముట్ట ఫోన్ నెంబర్:0877-2277317. ఉత్తరధి ముట్ట (తిరుపతి ) ఫోన్ నెంబర్-0877-2225187. శ్రీ తిరుమల కాశి ముట్ట ఫోన్ నెంబర్-0877-2277316. శ్రీ రాఘవేంద్ర స్వామి ముట్ట ఫోన్ నెంబర్-0877-2277302. శ్రీ వాయిఖనస దివ్య సిద్ధాంతం. వివర్ధిని సభ ఫోన్ నెంబర్:0877-2277282.శ్రీ కంచి కామకోటి ముట్ట ఫోన్ నెంబర్:0877-2277370. శ్రీ పుష్పగిరి ముట్ట ఫోన్ నెంబర్-0877-2277419. శ్రీ ఉఉత్తరండి ముట్ట ఫోన్ నెంబర్-0877-2277397. ఉడుపి ముట్ట ఫోన్ నెంబర్-0877-2277305. శ్రీ రంగం శ్రీమద్ అందవాన్ ఆశ్రమం ఫోన్ నెంబర్:0877-2277826. శ్రీ పరకాల స్వామి ముట్ట ఫోన్ నెంబర్:0877-2270597,2277383. శ్రీ తిరుపతి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ ముట్ట ఫోన్ నెంబర్:0877-2277301. శ్రీ స్రింగరి సరదా ముట్ట ఫోన్ నెంబర్:0877-2277269,2279435. శ్రీ అహోబితా ముట్ట ఫోన్ నెంబర్:0877-2279440. శ్రీ తిరుమల కాశి ముట్ట ఫోన్ నెంబర్: 222 77316. ఉడిపి ముట్ట ఫోన్ నెంబర్:0877 222 77305. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజజీయర్ ముట్ట ఫోన్ నెంబర్:0877 222 77301) శ్రీ కంచి కామకోటి పీఠం ముట్ట / సర్వ మంగళ కల్యాణ మండపం ఫోన్ నెంబర్:0877 222 77370) శ్రీ వల్లభచర్య ముట్ట ఫోన్ నెంబర్: 222 77317. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ముట్ట / బ్రిందావనం ఫోన్ నెంబర్:0877 222 77302. ఆర్యా వైశ్య సమాజం ఎస్ .వి .ర్ .ఏ .వి .టీ .ఎస్ ఫోన్ నెంబర్:0877 222 77436. శ్రీరంగం శ్రీమద్ అందవాన్ ఆశ్రమ ఫోన్ నెంబర్:0877 222 77826. శ్రీ వైఖనస ఆశ్రమ ఫోన్ నెంబర్:0877 222 77282. శ్రీ అహోబిల ముట్ట ఫోన్ నెంబర్:0877-2279440. శ్రీ శ్రీంగేరి శంకర ముట్ట / సరదా కల్యాణ మండపం ఫోన్ నెంబర్:0877 222 77269. మోటిలాల్ బన్సీలాల్ ధర్మసాల ఫోన్ నెంబర్:0877 222 77445. హోటల్ నిలరామా చౌల్ట్రీ ఫోన్ నెంబర్:0877 222 77784.శ్రీ శ్రీనివాస చౌల్ట్రీ ఫోన్ నెంబర్:0877 222 77883. శ్రీ హతీరాంజీ ముట్ట ఫోన్ నెంబర్:0877 222 77240. కర్ణాటక గెస్ట్ హౌస్ ఫోన్ నెంబర్:0877 222 77238. దక్షిణ ఇండియా ఆర్యా వ్యయ గుబ్బ మునిరత్నం చరిటీస్ ఫోన్ నెంబర్:0877 222 77245. శ్రీ శ్రీంగేరి శంకర నిలయం ఫోన్ నెంబర్:0877 222 79435. శ్రీ స్వామి హతీరాంజీ ముట్టం ఫోన్ నెంబర్:0877-2220015.

# 'ఐక్య' సంస్థ ప్రారంభం వెనుక ఉద్దేశం ఇదే: మంచు మనోజ్, మౌనిక

**'ఐక్య ధైర్య సేన సమితి'ని ప్రారంభించిన మంచు మనోజ్, మౌనిక**
**సేవా భావం ఉన్నవారందరినీ ఒకే వేదికపైకి తేవడమే లక్ష్యమన్న మనోజ్**
**మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై కూడా దృష్టి సారిస్తామన్న మౌనిక**
**ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరించిన మనోజ్ దంపతులు**
**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సమాజానికి సేవ చేయాలనే బలమైన ఆలోచన ఉన్న ప్రతీ ఒక్కరినీ ఒకే గొడుగు కిందకు తేవాలనే గొప్ప లక్ష్యంతోనే ఐక్య సంస్థను ప్రారంభించినట్టు నటుడు 'రా కింగ్' మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక భూమా వెల్లడించారు. తన పుట్టినరోజు నేపథ్యంలో, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో "ఐక్య ధైర్య సేన సమితి" అనే తమ సామాజిక సేవా సంస్థను మనోజ్ అధికారికంగా ఆవిష్కరించారు. సేవా భావం ఉన్నవారందరికీ ఒక వేదికను అందించాలనేదే తమ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గురించి మనోజ్ భావోద్వేగంగా మాట్లాడుతూ, "సమాజానికి అండగా నిలబడటం నేను, నా భార్య మౌనిక మా పెద్దల నుంచి నేర్చుకున్నాం. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినా, ఒకే ఆలోచన ఉన్న వారందరి కోసం ఒక వేదిక ఉండాలనిపించింది. ఈ ఆలోచన నిజానికి నా భార్య మౌనికది. ఆమె స్ఫూర్తితోనే ఈ సంస్థను ప్రారంభిస్తున్నాం. దీని ద్వారా ఎవరికి నిజమైన సహాయం అందినా అదే మాకు గొప్ప విజయం" అని తెలిపారు. ఈ రోజు నుంచే ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరిస్తున్నామని, ఈ సేవలను రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ గ్రామానికి విస్తరిస్తామని ఆయన ప్రకటించారు. అనంతరం మౌనిక భూమా మంచు మాట్లాడుతూ, "మంచి ఉద్దేశంతో నేను, మనోజ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ఇది మా తల్లిదండ్రుల ఆశీర్వాదాల వల్లే సాధ్యమైంది. ఈ ట్రస్ట్ ద్వారా రక్తదానంతో పాటు మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతాం. 'నమస్తే వరల్డ్' సంస్థ ద్వారా టాయ్ మేకింగ్ వంటి కోర్సులతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, "ఐక్య ధైర్య సేన సమితి" పేరును అధికారికంగా ప్రకటించారు. మనోజ్ కుటుంబంతో తమకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని, చిన్నప్పటి నుంచే మనోజ్‌లో సేవా భావం ఉందని కొనియాడారు. మౌనిక ఆలోచనతో పుట్టినరోజున ఈ ట్రస్ట్ ప్రారంభించడం అభినందనీయమని, ఈ కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకవైపు 'డేవిడ్ రెడ్డి' వంటి భారీ చిత్రాలతో నటుడిగా బిజీగా ఉంటూనే, మరోవైపు 'ఐక్య ధైర్య సేన సమితి' ద్వారా సమాజ సేవకు అంకితం కావడం పట్ల మనోజ్ దంపతులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సినిమాలు, సమాజ సేవ అనే రెండు మార్గాల్లో మనోజ్ తన ప్రయాణాన్ని బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు.

# ఇక నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

**తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు**
**కేశవరావు నేతృత్వంలో తొలిసారిగా సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ**
**ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం**
**రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ**
**జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు. గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కల్యాణ్‌ను కలిసి ఆనందంతో పొంగిపోయిన టాలీవుడ్ నటుడు

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన నటుడు తనీష్**
**మంగళగిరి జనసేన కార్యాలయంలో జరిగిన భేటీ**
**భేటీ అనంతరం సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్**
**పవన్‌తో పాటు రామ్ తల్లూరికి కృతజ్ఞతలు తెలిపిన తనీష్**
**తెలంగాణ జనసేనలో చురుగ్గా పనిచేస్తున్న తనీష్**




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

టాలీవుడ్ నటుడు తనీష్ అల్లాడి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. పార్టీలో చురుకుగా పనిచేస్తున్న తనీష్, 'జనసేన సాధక్' సమావేశంలో పాల్గొనేందుకు మంగళగిరి వచ్చినట్లు సమాచారం. గత కొంతకాలంగా తెలంగాణ జనసేన విభాగంలో తనీష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భేటీ అనంతరం తనీష్ తన సోషల్ మీడియా ఖాతాలో భావోద్వేగ పోస్ట్ పెట్టారు. పవన్‌ను కలవడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, "ఏం కావాలి ఇంతకన్నా, చాలు ఈ జన్మకి. కట్టే కాలేంత వరకు మీతోనే కల్యాణ్ సర్" అని పేర్కొన్నారు. సినిమా పరిశ్రమలో 27 ఏళ్లుగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా కలవడం ఇదే మొదటిసారని తనీష్ తన పోస్టులో పేర్కొన్నారు. "ఆయన్ను చూడగానే కొన్ని క్షణాలు మాటలు రాలేదు. ఈ భేటీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 'మనం కలిసి పనిచేద్దాం' అని పవన్ గారు నాతో అన్న ఒక్క మాట చాలు" అని తనీష్ తన ఆనందాన్ని పంచుకున్నారు. పవన్ కల్యాణ్ నిజాయితీ, సిద్ధాంతాలకు ఆకర్షితుడనై గత ఏడాది నుంచి తెలంగాణలో జనసేన పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు ప్రోత్సాహం అందిస్తున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, నిర్మాత రామ్ తాళ్లూరికి కూడా తనీష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం జనసేన తరఫున నిరంతరం పనిచేస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్‌తో దిగిన ఫొటోలను కూడా తనీష్ తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

**తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక**
**మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు**
**45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం**
**ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన**
**వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

# బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం: కేటీఆర్

**పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్**
**ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు**
**నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ**
**బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల.. టాప్ ర్యాంకర్లు వీళ్లే

**ఫలితాలు విడుదల చేసిన కేశవరావు**
**eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌లో ర్యాంకులు**
**పరీక్షలు పూర్తయిన ఆరో రోజే ఫలితాలు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ (జూఘాజజు) ఫలితాలు విడుదలయ్యాయి. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి సమక్షంలో ఆదివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు ఝుజూఎవ్.స్త్రషష్ట్రవ.ఖష.ఆఅ వెబ్‌సైట్‌లో తమ ర్యాంకులను తెలుసుకోవచ్చు. పరీక్షలు పూర్తయిన కేవలం ఆరో రోజే ఫలితాలను విడుదల చేస్తుండటం ఈసారి ప్రత్యేకత. ఈ ఏడాది పరీక్ష రాసిన వెంటనే ప్రాథమిక కీ ఆధారంగా కంప్యూటర్ స్క్రీన్‌పైనే మార్కులు కనిపించేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 84,954 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎం. రుషి (ఉప్పల్) ఫస్ట్ ర్యాంక్ (156.64/160) సాధించగా.. అన్షుల్ (మూసాపేట) రెండో ర్యాంక్ (148.70), ఎం. వంశీధర్‌రెడ్డి (పులివెందుల) మూడో ర్యాంక్ (147.05), జె. రోషన్ మణిదీప్‌రెడ్డి (గుంటూరు) నాలుగో ర్యాంక్ (144.44), ఎ. సాయినిఖిత్ (మహబూబ్‌నగర్) ఐదో ర్యాంక్ (143.30) సాధించారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

**యూనిట్-3లో ఎగసిపడిన మంటలు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్


నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు... ఈసారి కొంచెం ఆలస్యం!

**తెలంగాణలోకి జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు**
**గతేడాది కన్నా 4 నుంచి 5 రోజులు ఆలస్యంగా రాక**
**పలు జిల్లాల్లో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాల్పులు**
**మే 26న కేరళను తాకనున్న నైరుతి పవనాలు**
**నేడు కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలకు అవకాశం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో నైరుతి రుతుపవనాల ఆగమనం కోసం మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. గత ఏడాదితో పోలిస్తే రుతుపవనాల రాక 4 నుంచి 5 రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 26వ తేదీన కేరళను తాకనున్న రుతుపవనాలు, ఆ తర్వాత సాధారణంగా 4 నుంచి 7 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశిస్తాయని అధికారులు వివరిస్తున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు, బంగాళాఖాతం, అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. ఇవి మరింత ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం అదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు, నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మెగా158 కోసం చిరంజీవి హార్డ్ వర్క్...

## వర్కౌట్స్ వీడియో చూస్తే వావ్ అనాల్సిందే!

**బాబీ దర్శకత్వంలో తన 158వ సినిమాకు సిద్ధమవుతున్న చిరంజీవి**

**జిమ్‌లో తీవ్రంగా కసరత్తులు చేస్తున్న వీడియోను పంచుకున్న మెగాస్టార్**

**మే 21న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం**

**ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర చిత్రంలో నటిస్తున్న చిరు**

**చిరంజీవి డెడికేషన్‌పై అభిమానుల ప్రశంసలు**



మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులోనూ తన ఉత్సాహం, ఎనర్జీతో యువ హీరోలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం 'విశ్వంభర' వంటి భారీ సినిమాలో నటిస్తూనే, తన తదుపరి చిత్రం కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకోగా, అది వైరల్ అవుతోంది.దర్శకుడు బాబీతో తన 158వ సినిమా చేస్తున్నట్లు చిరంజీవి ప్రకటించారు. మే 21న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తన ట్వీట్‌లో, "ప్రతిరోజూ పరిధులు దాటి పనిచేయడానికి దొరికే మరో అవకాశం. నా ప్రియమైన బాబీతో మరో గుర్తుండిపోయే ప్రయాణం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని పేర్కొన్నారు. ఈ వీడియోలో చిరంజీవి తీవ్రంగా చెమటోడుస్తూ కసరత్తులు చేయడం ఆయన డెడికేషన్‌కు నిదర్శనంగా నిలుస్తోంది.కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి చవీవస్త్రు158 అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ వచ్చిన సంగతి తెలిసిందే. దాంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగానే మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆయన స్పీడ్ కు నిదర్శనమని అభిమానులు అంటున్నారు. ప్రస్తుతం ఈ వర్కౌట్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ, మెగాస్టార్ డెడికేషన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



**ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ, 17 మే 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా హనుమకొండ ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమకొండ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.200 కోట్లు కేటాయించి మౌలిక వసతులను మెరుగుపరిచినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ నైపుణ్యాలు పెంపొందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక స్థితిని అర్థం చేసుకుని ప్రణాళికాబద్ధంగా శిక్షణ అందిస్తే వారు ఉత్తమ ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందిస్తూ విశిష్ట ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా 18వ స్థానంలో ఉండగా, ఉపాధ్యాయుల కృషి, జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం, సమర్థవంతమైన విద్యాబోధన ఫలితంగా 2026లో రాష్ట్రస్థాయిలో 9వ స్థానాన్ని సాధించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించే లక్ష్యంతో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల ద్వారా నిరుపేద విద్యార్థులకు కూడా ఉన్నత విద్య అందుబాటులోకి వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గోసతి సిరి చందన (మర్కజి స్కూల్, హనుమ కొండ), బొంతల సృజన, అనిశెట్టి రజితలను ఘనంగా సన్మానించారు. ప్రతి విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతిని అందించడమే కాకుండా, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన సొంత వేతనం నుంచి అదనంగా మరో రూ.10 వేల చొప్పున అందించి అభినందించడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. ఎమ్మెల్యే చూపిన ఈ ప్రోత్సా హం విద్యార్థులు, తల్లిదండ్రులను భావోద్వేగా నికి గురిచేసింది. అదేవిధంగా కనిశెట్టి మధురిమ మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ జగదీశ్వర్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెం టోలు, డిక్షనరీలను అందజేశారు. మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులను శాలు వాలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఈఓ గిరిరాజ్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మ్యూజియం అంటే పాత వస్తువుల గది కాదు - జాతి జ్ఞాపకశక్తి నిలయం

**ప్రపంచ మ్యూజియం దినోత్సవం సందర్భంగా వరంగల్ మ్యూజియం మనకు చెప్పే కనువిప్పు**

**డా. యం. కృష్ణ సుమంత్ ఫ్యాకల్టీ, టూరిజం మేనేజ్‌మెంట్ కాకతీయ విశ్వవిద్యాలయం**

**వరంగల్, జై భీమ్ న్యూస్**

వరంగల్ మ్యూజియం ఈ భావనకు జీవంతమైన ఉదాహరణ. ఓరుగల్లు నేలపై కాకతీయులు నిర్మించిన నాగరికత, శిల్పకళ, పరిపాలన, నీటి పారుదల జ్ఞానం, యుద్ధ శౌర్యం, ఆధ్యాత్మికత, సామాజిక సమన్వయం వంటి అనేక అంశాలకు ఈ మ్యూజియం మౌన సాక్షిగా నిలుస్తుంది. వరంగల్ మ్యూజియంలో కనిపించే ప్రతి శిల్పం, ప్రతి శాసనం, ప్రతి నాణెం, ప్రతి విగ్రహం, ప్రతి వీరగల్లు మన పూర్వీకుల జ్ఞానం, శ్రమ, విలువలు, బాధ్యతలను మనకు గుర్తు చేస్తాయి. అచ్చమైన కాకతీయ వారసత్వ పరిరక్షణ బాధ్యునిగా చూస్తే, మ్యూజియం ముందు మన బాధ్యత కేవలం సందర్శనతో ముగియదు. మ్యూజియంలో ఉన్న ఆధారాలను కాపాడటం, వాటి చారిత్రక అర్థాన్ని ప్రజలకు చేరవేయడం, వాటి వెనుక దాగి ఉన్న విలువలను నేటి పాలనలో అనుసరించడం, వాటిని విద్యా వ్యవస్థతో అనుసంధానం చేయడం, పర్యాటక అభివృద్ధిలో భాగం చేయడం మనందరి కర్తవ్యం. ముఖ్యంగా ప్రస్తుత పాలకులు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, పర్యాటక శాఖ, పురావస్తు శాఖ, సాంస్కృతిక సంస్థలు కలిసి మ్యూజియంలను జీవంతమైన జ్ఞాన కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. కాకతీయ శిల్పాలు మనకు కళా వైభవం మాత్రమే చూపవు. అవి శ్రమకు గౌరవం, నైపుణ్యానికి విలువ, సౌందర్యానికి శాస్త్రీయ దృష్టి, భక్తికి కళారూపం అనే గొప్ప సందేశాన్ని ఇస్తాయి. రాతిని జీవంలా మలచిన శిల్పి చేతిలో కళ మాత్రమే కాదు, కాలాన్ని జయించే దృష్టి ఉంది. నేటి పాలకులు ఈ విలువను గ్రహించాలి. అభివృద్ధి పేరుతో చరిత్రను ధ్వంసం చేయకూడదు. రహదారులు, భవనాలు, పట్టణ విస్తరణ, ఆధునికీకరణ అవసరమే అయినా, వాటి మధ్య వారసత్వ కట్టడాలు, శిల్పాలు, పురావస్తు స్థలాలు, మ్యూజియంల భద్రతకు ప్రత్యేక ప్రణాళిక ఉండాలి. అభివృద్ధి మరియు వారసత్వ పరిరక్షణ పరస్పర విరోధాలు కావు; సరైన దృష్టి ఉంటే అవి ఒకదానిని మరొకటి బలపరుస్తాయి. శాసనాలు మనకు పరిపాలనా పారదర్శకతను నేర్పుతాయి. కాకతీయ కాలంలో రాజ్య ఆదేశాలు, భూదానాలు, దేవాలయ నిర్వహణ, గ్రామ పరిపాలన వంటి అంశాలు శాసనాల రూపంలో ప్రజా జ్ఞాపకంగా నిలిచాయి. రాతిలో చెక్కిన ఆ పరిపాలనా బాధ్యత నేటి పాలకులకు గొప్ప పాఠం. ప్రజా ధనం, ప్రజా ఆస్తి, వారసత్వ సంపద, మ్యూజియం నిర్వహణ అన్నీ పారదర్శకంగా ఉండాలి. మ్యూజియంలో ఉన్న వస్తువుల జాబితా, వాటి స్థితి, సంరక్షణ పనులు, పరిశోధన వివరాలు, సందర్శకుల సౌకర్యాలు, అభివృద్ధి నిధుల వినియోగం ప్రజలకు తెలిసేలా వ్యవస్థ ఉండాలి. చరిత్రను కాపాడే సంస్థల్లోనే పారదర్శకత లేకపోతే, చరిత్ర మనల్ని క్షమించదు. నాణేలు మనకు ఆర్థిక క్రమశిక్షణను గుర్తు చేస్తాయి. ఒక చిన్న నాణెంలో రాజ్యాధికారం, వాణిజ్యం, లోహ వినియోగం, ఆర్థిక వ్యవస్థ, సామాజిక సంబంధాలు దాగి ఉంటాయి. నేటి పాలకులు ఈ విలువను మ్యూజియం అభివృద్ధిలో అనుసరించాలి. మ్యూజియంలు ఆదాయం లేని భారంగా కాకుండా, జ్ఞానాన్ని, పర్యాటకాన్ని, స్థానిక ఉపాధిని, సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థను పెంచే కేంద్రాలుగా మారాలి. సరైన ప్రణాళికతో మ్యూజియం సందర్శకుల సంఖ్య పెరుగుతుంది. గైడ్ సేవలు, విద్యార్థి పర్యటనలు, వారసత్వ పర్యటనలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు, పుస్తకాలు, జ్ఞాపికలు, పరిశోధన కేంద్రాలు ఏర్పడితే మ్యూజియం ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుంది. వీరగల్లులు మనకు త్యాగం, ధైర్యం, సామాజిక బాధ్యతను నేర్పుతాయి. ఒక సమాజం తన కోసం ప్రాణత్యాగం చేసిన వారిని రాతిలో నిలబెట్టింది అంటే, ఆ సమాజం విలువలను ఎంత గౌరవించిందో తెలుస్తుంది. నేటి తరానికి ఈ వీరగల్లులు కేవలం పురాతన రాళ్ల కావు. అవి బాధ్యతను గుర్తు చేసే నైతిక పాఠాలు. సమాజం కోసం పనిచేయడం, ప్రజా ఆస్తిని కాపాడటం, ధర్మాన్ని నిలబెట్టడం, స్థానిక చరిత్రను గౌరవించడం వంటి విలువలు వీటిలో దాగి ఉన్నాయి. ఈ విలువలను పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ద్వారా విద్యార్థులకు చేరవేయాలి. వరంగల్ మ్యూజియం అభివృద్ధి అంటే కేవలం భవనం రంగు వేయడం కాదు. అది సమగ్ర దృష్టితో జరగాలి. మొదటగా, మ్యూజియంలో ఉన్న ప్రతి వస్తువుకు శాస్త్రీయ నమోదు, స్పష్టమైన వివరణ, కాల నిర్ధారణ, చారిత్రక నేపథ్యం, భాషా అనువాదం ఉండాలి. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో సమాచార ఫలకాలు ఉండాలి. ముఖ్యంగా స్థానిక ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగులో వివరాలు ఇవ్వాలి. మ్యూజియం ప్రజలది అయితే, దాని భాష కూడా ప్రజలకు చేరువగా ఉండాలి. రెండవది, డిజిటల్ సాంకేతికతను వినియోగించాలి. ప్రతి శిల్పం, శాసనం, నాణెం, విగ్రహం, వీరగల్లు డిజిటల్ రికార్డు చేయాలి. త్రీడీ స్కానింగ్, డిజిటల్ ఆర్కైవ్, ఆడియో గైడ్, మొబైల్ అనువర్తనం, సంకేత చిహ్నాల ద్వారా వివరాలు, వర్చువల్ మ్యూజియం వంటి పద్ధతులు ప్రవేశపెట్టాలి. దూర ప్రాంతాల విద్యార్థులు కూడా వరంగల్ మ్యూజియం గురించి తెలుసుకునేలా డిజిటల్ వేదికలు ఉండాలి. చరిత్రను కాపాడటంలో సాంకేతికత శత్రువు కాదు; సరైన వినియోగం చేస్తే అది సంరక్షణకు శక్తివంతమైన సాధనం. మూడవది, మ్యూజియంను విద్యతో అనుసంధానం చేయాలి. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ప్రతి సంవత్సరం మ్యూజియం సందర్శనను విద్యా కార్యక్రమంగా చేయాలి. చరిత్ర, పర్యాటకం, పురావస్తు, తెలుగు, సామాజిక శాస్త్రాలు, కళలు, నిర్మాణ శాస్త్రం చదివే విద్యార్థులకు మ్యూజియం ఒక ప్రత్యక్ష ప్రయోగశాల. టూరిజం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఇది హెరిటేజ్ టూరిజం, గైడింగ్ నైపుణ్యాలు, సాంస్కృతిక వివరణ, గమ్యస్థాన నిర్వహణ, స్థిరమైన పర్యాటకం వంటి అంశాలను నేర్పే జీవంతమైన కేంద్రం. నాలుగవది, మ్యూజియం చుట్టూ పర్యాటక అనుసంధానం పెంచాలి. వరంగల్ కోట, వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి ఆలయం, రామప్ప, ఇతర కాకతీయ వారసత్వ కేంద్రాలతో మ్యూజియంను అనుసంధానం చేసే వారసత్వ మార్గాలు రూపొందించాలి. పర్యాటకుడు ఒక కట్టడాన్ని చూసి వెళ్లిపోకుండా, దాని చరిత్రను మ్యూజియంలో అర్థం చేసుకునేలా ప్రణాళిక ఉండాలి. మ్యూజియం ఒక పర్యాటక గమ్యస్థానానికి అర్థం ఇచ్చే కేంద్రంగా మారాలి. ఐదవది, మ్యూజియం భద్రత మరియు సంరక్షణ అత్యంత ప్రాధాన్యంగా ఉండాలి. పురావస్తు వస్తువులు సాధారణ వస్తువులు కావు. ఒకసారి దెబ్బతింటే తిరిగి పొందలేని చరిత్ర అవి. అందుకే ఉష్ణోగ్రత, తేమ, వెలుతురు, భౌతిక భద్రత, అగ్ని ప్రమాద నివారణ, దొంగతనం నిరోధం, శాస్త్రీయ శుభ్రత, నిపుణుల పర్యవేక్షణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. సంరక్షణ అనేది కార్యక్రమం కాదు; అది నిరంతర బాధ్యత. ఆరవది, స్థానిక సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి. మ్యూజియం ప్రభుత్వ గోడల మధ్య బంధించబడిన సంస్థగా కాకుండా, ప్రజల గర్వకారణంగా మారాలి. స్థానిక కళాకారులు, చరిత్రాభిమానులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, పర్యాటక మార్గదర్శకులు, విద్యార్థులు మ్యూజియం కార్యక్రమాల్లో భాగం కావాలి. నెలకు ఒకసారి వారసత్వ ఉపన్యాసాలు, విద్యార్థి ప్రదర్శనలు, శిల్ప వివరణ శిబిరాలు, శాసన పఠన కార్యక్రమాలు, కాకతీయ చరిత్రపై ప్రజా చర్చలు నిర్వహించాలి. ఏడవది, పాలకులు మ్యూజియంలను ఖర్చు కేంద్రాలుగా కాకుండా, జ్ఞాన పెట్టుబడులుగా చూడాలి. రోడ్లు, భవనాలు, విద్యుత్, నీరు ఎంత అవసరమో, సంస్కృతి, చరిత్ర, వారసత్వం కూడా అంతే అవసరం. భౌతిక అభివృద్ధి మన జీవనాన్ని సులభం చేస్తుంది. కానీ వారసత్వ పరిరక్షణ మన జీవితానికి అర్థం ఇస్తుంది. అర్థం లేని అభివృద్ధి నిలబడదు. చరిత్రను కోల్పోయిన సమాజం తన భవిష్యత్తును కూడా బలహీనపరుచుకుంటుంది. వరంగల్ మ్యూజియంలో దాగి ఉన్న విలువలను నేటి పాలనలో అనుసరించాలి. కాకతీయుల నీటి పారుదల జ్ఞానం మనకు పర్యావరణ బాధ్యతను నేర్పుతుంది. వారి దేవాలయ నిర్మాణం శాస్త్రీయ దృష్టిని నేర్పుతుంది. వారి శిల్పకళ నైపుణ్యాభివృద్ధిని నేర్పుతుంది. వారి శాసనాలు పరిపాలనా స్పష్టతను నేర్పుతాయి. వారి వీరగల్లులు సామాజిక ధైర్యాన్ని నేర్పుతాయి. వారి వారసత్వం స్థానిక గర్వాన్ని నేర్పుతుంది. ఈ విలువలు మ్యూజియంలో పెట్టి చూసే వస్తువులు కాదు; సమాజం ఆచరించాల్సిన మార్గదర్శకాలు.



ప్రస్తుత పాలకులు వరంగల్ మ్యూజియాన్ని రాష్ట్ర స్థాయి వారసత్వ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించాలి. నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలి. వస్తువుల శాస్త్రీయ సంరక్షణకు ప్రణాళిక రూపొందించాలి. విద్యార్థుల కోసం ప్రత్యేక మ్యూజియం విద్యా పథకం ప్రవేశపెట్టాలి. పర్యాటక శాఖతో కలిసి వారసత్వ పర్యటనలలో మ్యూజియం సందర్శనను తప్పనిసరి భాగంగా చేయాలి. పరిశోధకులకు సౌకర్యాలు కల్పించాలి. మ్యూజియం గ్రంథాలయం, డిజిటల్ ఆర్కైవ్, శిక్షణ కేంద్రం, చిన్న ప్రదర్శన మందిరం, పిల్లల వారసత్వ విభాగం, మార్గదర్శకుల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి. ఇది కేవలం ఒక శాఖ పని కాదు. ఇది సమగ్ర బాధ్యత. ప్రభుత్వం విధానం ఇవ్వాలి. అధికారులు అమలు చేయాలి. విశ్వవిద్యాలయాలు జ్ఞానం ఇవ్వాలి. పాఠశాలలు విద్యార్థులను తీసుకురావాలి. పర్యాటక శాఖ ప్రచారం చేయాలి. పురావస్తు శాఖ సంరక్షణ చేయాలి. స్థానిక ప్రజలు గౌరవించాలి. మీడియా అవగాహన కల్పించాలి. యువత గర్వంగా ముందుకు రావాలి. అప్పుడు మాత్రమే మ్యూజియం నిజంగా జీవిస్తుంది. ప్రపంచ మ్యూజియం దినోత్సవం సందర్భంగా వరంగల్ మ్యూజియం మనకు ఇచ్చే గొప్ప సందేశం ఇదే: చరిత్రను చూడటం సరిపోదు, దానిని అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకోవడం సరిపోదు, దానిని కాపాడాలి. కాపాడటం సరిపోదు, దాని విలువలను జీవన విధానంలో అనుసరించాలి. కాకతీయ వారసత్వం గోడలపై వేలాడే గర్వకథ కాదు; అది పాలనకు, విద్యకు, పర్యాటకానికి, సమాజ నిర్మాణానికి మార్గదర్శకం. వరంగల్ మ్యూజియం మనకు గతాన్ని చూపించే అద్దం మాత్రమే కాదు; భవిష్యత్తును సరిచేసే దీపం. ఆ దీపాన్ని వెలిగించటం, కాపాడటం, తరాలకు అందించడం మనందరి పవిత్ర బాధ్యత. చరిత్రను కాపాడిన సమాజమే భవిష్యత్తును గెలుస్తుంది. కాకతీయుల రాతి సాక్ష్యాలు మన ముందున్నాయి. ఇప్పుడు మన బాధ్యత రాతిలో కాదు, కార్యంలో కనిపించాలి.